19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 20 మార్చి 2025 పేజీలు : 8

## అంజన్న సేవలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 19 :** పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి కుటుంబ సమేతంగా కొండగట్టు ఆంజనేయ స్వామిని బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన అంజిరెడ్డికి ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణాలతో స్వాగతం పలికారు. అనంతరం అంజన్న ను దర్శించుకోగా అంజిరెడ్డి గోత్ర నామధులతో పూజారులు అర్చనలు చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో



బిజెపి సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు,భావనఋషి,మ్యన మహేష్ బాబు,బండారి మల్లికార్జున్, మల్యాల మండలం సీనియర్ నేత బొట్ల ప్రసాద్, మల్లేష్ యాదవ్, బింగి వేణు , బిట్టు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు అందుబాటులోకి ఉంటూ
## సమర్ధవంతమైన సేవలు అందించాలి

- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




**చురకలు ప్రతినిధి, జగిత్యాల /ఇబ్రహీంపట్నం, మార్చి 19 :** పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్ధవంత మైన సేవలు అందించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు.కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### స్ఫూర్తిదాయకంగా
## అల్ఫోర్స్ ట్రైనీటాట్స్ వార్షికోత్సవ వేడుకలు

**చురకలు విలేఖరి,కరీంనగర్, మార్చి, 19 :** విద్యార్థులకు క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమని మరియు క్రమశిక్షణతో అపూర్వ విజయాలు సొంతం చేసుకోవచ్చని పామెలా సత్పతి, ఐఏఎస్ గారు, జిల్లా కలెక్టర్, కరీంనగర్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి గారితో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనిటాట్స్ ప్రాంగణంలో "ఫ్లోరెంట్" పేరుతో విర్వహించినటువంటి అల్ఫోర్స్ టైనీటాట్స్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కృషిచేసి అన్ని




రంగాలలో పై చేయి సాధించడమే కాకుండా ఘనవిజయాలు నమోదు చేసి సమాజంలో గర్వించదగ్గ విద్యార్థులుగా ఉండాలని సూచిస్తూ ప్రతి ఒక్కరూ వారికి నేర్పినటువంటి విషయాలను తూచా తప్పకుండా సాధన చేసి పట్టు సాధించినట్లయితే ఏ పోటీ పరీక్షల్లో అయిన విజయాన్ని సులభంగా సాధించడమే కాకుండా అత్యుత్తమ స్థానాల్లో స్థిరపడవచ్చని చెప్పారు. నేడు ప్రపంచంలో అనేక మార్పులు వస్తున్నాయని ముఖ్యంగా విద్యార్థులకు బోధించే మార్గాలు చాలా విప్లవమాత్మకంగా మారుతున్నాయని వీటన్నింటిని కూడా ఉపాధ్యాయులు దృష్టిలో పెట్టుకొని సరియైన మార్గంలో అమలు పరచడమే కాకుండా సత్ఫలితాలు సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. భారతదేశంలో విద్యార్థులకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకున్నట్లయితే ఉన్నత స్థానాలలో స్థిరపడతారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు మరియు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో డాక్టర్ వి. నరేందర్ రెడ్డి 2లో

## పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 19 :** జిల్లాలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాధికారి,చీఫ్ సూపర్డెంట్ వెహికల్ ఇంచార్జ్, సిట్టింగ్ స్వాడ్,ప్రిన్సిపల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో మొత్తం 67,పరీక్ష కేంద్రాలలో 11,865 మంది విద్యార్థులు బ్యాక్ లాగ్ విద్యార్థులు 285 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 21,వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయన్నారు. అన్ని పరీక్షలను ఉదయం 9 గంటల 30 నిమిషాల




నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అలాగే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. సీసీ టీవీ కెమెరాల నిఘాలో పరీక్షలను జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు మొబైల్ ఫోన్స్ స్మార్ట్ వాచ్లు అనుమతి లేదన్నారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు ఉంటుందని పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని.అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి రాము, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రవచనాలు ఎక్కువ... పైసలు తక్కువ

- అప్పుల విషయంలో కేసీఆర్ పై చేసిన ప్రచారం తప్పని రుజువైంది
- అరకొర కేటాయింపులతో అభివృద్ధి, సంక్షేమం ఎలా సాధ్యమవుతుంది ?
- వాస్తవిక అంచనాలతో బడ్జెట్ లేకపోవడం దారుణం

**చురకలు విలేఖరి,హైదరాబాద్ మార్చి 19 :** "కోట్స్ ఎక్కువ ఫాక్స్ తక్కువ.... ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ" అన్నట్టుగా బడ్జెట్ ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. చెప్పిన విషయాలనే పదేపదే చెప్పడం తప్ప అందులో




వాస్తవాలు ఏమి లేవని తెలిపారు. అన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం అరకొరా నిధులు కేటాయించిందని, కొత్త పథకాలు ఏవి కేటాయించలేదని తెలిపారు. వాస్తవిక అంచనాలతో బడ్జెట్ రూపొందించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నాడు ప్రవేశపెట్టిన బడ్జెట్ మీద ఎమ్మెల్సీ కవిత స్పందిస్తూ.... తీసుకున్న రుణాలకు గాను ఈ ప్రభుత్వం గత ఏడాది కాలంగా కట్టిన వడ్డీతో సహా తిరిగి చెల్లించిన మొత్తం కేవలం రూ. 30 వేలు మాత్రమే అని బడ్జెట్ లెక్కలు స్పష్టంగా చెబుతున్నాయని, కానీ రూ లక్షా 40 వేల కోట్లు అప్పులు కట్టామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పారని ధ్వజమెత్తారు. కెసిఆర్ గారు రాష్ట్రాన్ని హక్కుల పాలు చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధపు ప్రచారం చేసినట్లు బడ్జెట్ పుస్తకాలు నిరూపించాయని ఎండగట్టారు.తెలంగాణ ఏర్పడ్డప్పటి నుంచి 2లో

# ఒత్తిల్లు లేకుండా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలి

**-ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (19) :** ఎలాంటి ఒత్తిల్లు లేకుండా పదవతరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం లోని తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు



బుధవారం స్వంత ఖర్చు లతో ప్యాడ్స్, పెన్నులు అందచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి హాల్ టికెట్లను పంపిణి చేశారు. ఈ సందర్భం గా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించి తాము ఎంచుకున్న లక్ష్యం చేరేంతవరకు విశ్రమించకూ డదని సూచించారు. విధ్యర్థులు సరైన లక్ష్యం పెట్టుకొని ముందుకు నడిచి తమ ఎంచుకున్న గోలు సాధించి ఉన్న ఊరుకు, కన్న తల్లిదండ్రులకు, విధ్య బుద్ధు లు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూపతి,విజయలక్ష్మి ,ఉపాధ్యాయులు స్వామి, రాజేంద్ర ప్రసాద్, సుమతి , వనిత, భూలక్ష్మి విధ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# తడి ,పొడి ,హానికరమైన చెత్త గురించి అవగాహన

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మార్చ్ 19 :** ఈరోజు స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 లో భాగంగా మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బందికి తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి అవగాహన కల్పించినారు కమిషనర్ మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన కల్పిస్తూ పారిశుద్ధ్య కార్మికులు ప్రజల వద్దకు వెళ్లి తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి ఇంటింటికి తెలియజేస్తూ చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆటోలకు ఇవ్వాలని, మీరు ప్రతి ఇంటికి పారిశుద్ధ్య పనులు చేయడానికి వెళ్తారు కాబట్టి మీరు ప్రజలకు విన్నవించినచో మీ ద్వారా ప్రజలు మార్పు చేసుకుని తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త వేరు చేసి ఇస్తారని ఆశిస్తున్నామని తెలిపినారు ముఖ్యంగా ప్రజలు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకొని తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తను వీధులలో పారవేయకుండా మరియు మురికి కాలువలలో వేయకుండా మున్సిపల్ వాహనాలకు అంది ఇవ్వాలని కోరినారు మెట్పల్లి మున్సిపాలిటీని క్లీన్ సిటీగా



మరియు చెత్త రహిత పట్టణంగా ఉండటానికి కృషి చేస్తున్నామని తెలిపినారు ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, అశోక్ ,వి నరేష్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

# ఆశాజనకంగా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్



**- బడ్జెట్లో అన్ని వర్గాలకు న్యాయం**
**- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు**

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి మార్చ్ 19 :** గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ఆశాజన కంగా ఉందని, ఈ సంవత్సర బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరనుందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు పేర్కొన్నారు. బడ్జెట్ అనంతరం బుధవారం స్థానిక మిత్రులకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. గతంలో గత ప్రభుత్వాలు కేవలం వ్యక్తిగత స్వార్థంకు మాత్రమే బడ్జెట్ను రూపొందించాయని, కానీ ప్రస్తుతం తమ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ ను రూపొందించి అమలు చేసిందని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ ద్వారా అన్ని వర్గాలకు సమ న్యాయం చేకూరనుందని పేర్కొన్నారు. మొత్తం బడ్జెట్- రూ.3,04,965 కోట్లు కాగా ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,054 కోట్లు, ఎస్సీ సంక్షేమం కోసం రూ.40,232 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ రూ.31,605 కోట్లు,వ్యవసాయశాఖకు రూ.24,439 కోట్లు, విద్యాశాఖ రూ.23,108 కోట్లు, ఎస్టీ సంక్షేమం కోసం రూ.17,169 కోట్లు, పశుసంవర్ధకం కోసం రూ.1,674 కోట్లు, పౌరసరఫరాల శాఖ: రూ.5,734 కోట్లు, కార్మిక శాఖ రూ.900 కోట్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ-రూ.2,862 కోట్లు, బీసీ సంక్షేమ శాఖ-రూ.11,405 కోట్లు, మైనార్టీ సంక్షేమ శాఖ-రూ.3,591 కోట్లు, పరిశ్రమల కోసం రూ.3,527 కోట్లు,ఐటీ రంగం రూ.774 కోట్లు, చేనేత రంగయిరూ.371 కోట్ల చొప్పున ఇలా అన్ని రంగాలకు సమన్యాయం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వాల కంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు ఆశాజనకంగా ఉండడంతో ఇది మింగుడు పడని ప్రతిపక్ష పార్టీల నేతలు ఉద్దేశపూర్వకంగానే విమర్శించారు. ఇప్పటికైనా అనవసరపు విమర్శలు మానుకొని అభివృద్ధి, సంక్షేమం కోసం సహకరించాలని కోరారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**చురకలు విలేకరి, గొల్లపల్లి, మార్చి 19 :** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జగిత్యాల విద్యాధికారి రాము అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లన్నపేట పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు



రాసి అత్యుత్తమ ఫలితాలు పొందాలని కోరారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్య సాధన దిశగా విద్యార్థులు కష్టపడి భవిష్యత్తులో అత్యున్నత స్థానాన్ని చేరుకోవాలని ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము గారు విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మండల విద్యాధికారి బూస జమునా దేవి, సెక్టోరల్ అధికారులు చిప్ప సత్యనారాయణ, కొక్కుల రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి, కరుణాకర్, సుధాకర్, రాజేశం, హరికృష్ణ, సత్య, రవీందర్, బాలచంద్రుడు, కుమారస్వామి, చంద్రశేఖర్, శరత్ చందర్, విజయ, స్రవంతి, నందయ్య, రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ, అభివృద్ధికి కేరఫ్ రాష్ట్ర బడ్జెట్

**-మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి**



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 19 :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సంక్షేమం, అభివృద్ధి కి కేరాఫ్ గా మారిందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సమ్మిళిత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందనీ, విద్యా, వైద్య, వ్యవసాయం, గృహ నిర్మాణం(ఇందిరమ్మ ఇళ్లకు) కూ పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. బడ్జెట్ పై ప్రతిపక్షాల ఆరోపణలు అర్థరహితమని చెప్పారు. అప్పుల ఊబిలో కోరుకుపోయిన రాష్ట్రాన్ని ప్రణాళికతో ముందుకు నడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా రంజక బడ్జెట్



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 19 :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా రంజక బడ్జెట్ అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహంకాళి రాజన్న అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అన్నివర్గాలకు సమూచిత స్థానం కల్పిస్తూ బడ్జెట్లో కేటాయింపులు జరిపారని రాజన్న కొనియాడారు. వ్యవసాయం రంగానికి రాష్ట్రం ప్రభుత్వం పెద్ద పీట వేయడం సంతోషకరంమన్నారు. ప్రతి నియోజకవర్గం కూ 3500 ఇల్లు కేటాయిస్తామని పేర్కొని, అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయించడం హర్షనీయమని పేర్కొన్నారు. పేదల కల సాకరం అయ్యేలా బడ్జెట్ కేటాయించినా రేవంత్ రెడ్డి ప్రభుత్వనికి రాజన్న ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ల పంపిణీ



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 19 :** జగిత్యాలలోని ఖాజీపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంఏ రహీం మార్గదర్శకత్వంలో ఎస్-ఎస్‌సి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, విద్యార్థులు తమ పరీక్షలను సౌకర్యవంతంగా, సమర్థవంతంగా రాయడానికి సహాయపడటానికి అవసరమైన అన్ని సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఏ రహీం మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు కష్టపడి, నిజాయితీగా హాజరు కావాలని, వారి సామర్థ్యాల మేరకు ఉత్తమ ఫలితాలు రావాలని ప్రోత్సహించారు. పరీక్షలు కేవలం ఒక దశ మాత్రమేనని, వాటిలో విజయం వారి భవిష్యత్తును ప్రకాశవంతం చేస్తుందని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంఏ లతీఫ్, ఎంఏ ఖతీబోద్దిన్ ఖలీద్, సమీయుద్దీన్, ఫహీం ఉద్దీన్, డాక్టర్ టి. శ్రీనివాసులు, సబీహా నాజ్, ఆర్. రాజ్‌కుమార్, షయిస్తా సుల్తానా, అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.

# ఎల్ఓసి అందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 19 :** అనారోగ్యంతో బాధ పడుతు వైద్యం కోసం నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాయికల్ మండలం ఒడ్డేలింగాపూర్ గ్రామానికి చెందిన సూర సాగర్ కు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రూ.2 లక్షల50 వేల ఎల్.ఒ.సి. మంజూరు కాపీని బుధవారం అందించారు. అనారోగ్యానికి గురై నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కోసం చేరడంతో ఈ విషయం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్సీ వెంటనే స్పందించి మెరుగైన చికిత్స కొరకు ఎల్ వో సి మంజూరు ఇప్పిచ్చిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి , రాయికల్ పట్టణ మండల కాంగ్రెస్ నాయకులకు పేషంట్ తండ్రి సుర పాపయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెద్దపల్లి జిల్లాలో పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఇవే..

**-ఈనెల 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు పరీక్షలు**
**-ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి జిల్లా)మార్చి 19 :** పెద్దపల్లి జిల్లాలో పదో తరగతి పరీక్షలు ఈనెల 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలో మొత్తం 207 పదవ తరగతి ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు ఉండగా మొత్తం 41 పరీక్షా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో 7403 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయనున్నారు. పెద్దపల్లి జిల్లాలో 207 ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు ఉండగా 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే వివిధ మండలాల్లో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు వివరాలు ఇలా ఉన్నాయి.ఇందులో అంతర్గాం మండలంలో 5, ధర్మారం మండలంలో 17, ఎలిగేడు మండలంలో 3, జూలపల్లి మండలంలో 10 కమాన్ పూర్ మండలంలో 3, మంథని మండలంలో 14, ముత్తారం మండలంలో 9, ఓదెల మండలంలో 7, పాలకుర్తి మండలం లో 11, పెద్దపల్లి మండలంలో 31, రామగిరి మండలంలో 12, రామగుండం మండలంలో 47, కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 15, సుల్తానాబాద్ మండలంలో 23, మొత్తం ప్రభుత్వ మరియు ప్రైవేటు పదవ తరగతి వరకు గల పాఠశాలలో ఉన్నాయి.ఈ మొత్తం పాఠశాలలకు గాను 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈనెల 21 నుండి ప్రారంభమై ఏప్రిల్ నాలుగో తేదీ వరకు కొనసాగుతాయి. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు కొనసాగుతాయి. ఈనెల 21న ఫస్ట్ లాంగ్వేజ్, ఈనెల 22న సెకండ్ లాంగ్వేజ్, 24 న మూడవ లాంగ్వేజ్ ఇంగ్లీష్, 26న గణితశాస్త్రం, 28న పార్ట్ వన్ రసాయన శాస్త్రం, 29న జీవశాస్త్రం, ఏప్రిల్ 2న సాంఘిక శాస్త్రం, 3 తేదీన మెయిన్ లాంగ్వేజ్ పేపర్ వన్ సంస్కృతం మరియు అరబిక్,4వ తేదీన పేపర్ టు సంస్కృతం మరియు అరబిక్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలు మరియు ఆయా పరీక్ష కేంద్రాల్లో పరీక్ష రాసే విద్యార్థుల సంఖ్య ఇలా ఉన్నాయి.

**ధర్మారం మండలంలో**

జడ్పీహెచ్ఎస్ ధర్మారం 189, మోడల్ స్కూల్ ధర్మారం 193,జడ్పీహెచ్ఎస్ నంది మేడారం 180,జడ్పీహెచ్ఎస్ దొంగతుర్తి 79 సాంఘిక సంక్షేమ పాఠశాల మల్లాపూర్ ( జి)115, పాలకుర్తి మండలం లో జడ్పిహెచ్ఎస్ బసంత నగర్ 251, జడ్పీహెచ్ఎస్ జయ్యారం 97, అంతర్గాం మండలంలో జడ్పీహెచ్ఎస్ అంతర్గాం 170, రామగుండం మండలంలో జడ్పీహెచ్ఎస్ రామగుండం 220, జి జె సి రామగుండం 174, జడ్పీహెచ్ఎస్ ఎన్ టి పి సి జ్యోతి నగర్ 200, సచ్ దేవ హై స్కూల్ ఎన్ టి పి సి జ్యోతి నగర్ 189, గర్ల్స్ హై స్కూల్, గోదావరిఖని 200, సిద్దార్థ హై స్కూల్ గోదావరిఖని 150, కృష్ణవేణి హై స్కూల్ మార్కండేయ కాలనీ గోదావరిఖని 147, సింగరేణి సెక్టార్ 2 గోదావరిఖని231, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ గోదావరిఖని 240, సీక్రెట్ హార్ట్ హైస్కూల్ గోదావరిఖని 240, రామగిరి మండలంలో వాణి హై స్కూల్ సెంటినరీ కాలనీ 229, సింగరేణి హై స్కూల్ సెక్టార్ 3, 8వ కాలనీ 255, కమాన్ పూర్ మండలంలో 147, పెద్దపల్లి మండలంలో జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ప్రగతి నగర్ పెద్దపల్లి 220, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పెద్దపల్లి అమర్ నగర్ 179, గాయత్రి విద్యానికేతన్ పెద్దపల్లి అమర్ నగర్ 167, ట్రినిటీ హై స్కూల్ ఏ సెంటర్ పెద్దపల్లి 200, సెంట్ ఆన్స్ హై స్కూల్ రంగంపల్లి 180, త్రినేటి హైస్కూల్ పెద్దపల్లి బి సెంటర్ 152, జి జె సి జూలపల్లి 243, జడ్పీహెచ్ఎస్ ఎలిగేడు 69, సుల్తానాబాద్ మండలంలోని గర్ల్స్ హై స్కూల్ సుల్తానాబాద్ 241, సెంట్ మేరీ స్ హై స్కూల్ సుల్తానాబాద్ 290, టి తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ గర్రెపల్లి 170, సోషల్ వెల్ఫేర్ గర్రెపల్లి 162, ఓదెల మండలంలో జెడ్పి జడ్పీహెచ్ఎస్ పోత్కాపల్లి 60, టి ఎస్ ఎం ఎస్ ఓదెల 152, జడ్పీహెచ్ఎస్ కాల్వ శ్రీరాంపూర్ 212, జడ్పీహెచ్ఎస్ కొలనూర్ 101, జడ్పీహెచ్ఎస్ కూనారం 59, టీఎస్ ఎంఎస్ ముత్తారం 183, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ మంథని 197, సోషల్ వెల్ఫేర్ సూరయ్యపల్లి మంథని 250, ఆయా పాఠశాలల్లో విద్యార్థులు పరీక్షలను రాయడం జరుగుతుంది. దీని గాను ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# జయహెూ సునీతా విలియమ్స్...

**-మానేర్‌లో సునీతా మాస్క్‌లతో వినూత్న కార్యక్రమం**
**-అందరికి స్ఫూర్తిగా నిలిచిందన్న మానేరు చైర్మన్ అనంతరెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 19 :** క్షణమొక యుగంగా.... మొక్కవోని ఆత్మవిశ్వాసం...ఆత్మస్తైర్యం, ఎంతటి గడ్డు పరిస్థితులు ఎదురైన అన్నింటిని జయంచి నేడు మృత్యుం జయినిగా భూమికి మీదికి అడుగు పెట్టిన భారతి సంతతి వ్యోమగామి సునీతా విలీయమ్స్ యావత్ భారతా వనికి స్ఫూర్తిగా నిలిచిందని మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కడారి కృష్ణారెడ్డిలు అన్నారు. బుదవారం ఉదయం 3:27 నిమిషాలకు ఫ్లోరిడా సమీపంలోని సముద్ర జలాల్లో సునితా విలియమ్స్ దిగగా కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల విద్యార్థులకు వినూత్న తరహాలో ఆమెకు వెల్ కం పలికారు. పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు సునీతా విలీయమ్స్ ఫేస్ మాస్క్‌లతో రాగా స్పేస్ రాకెట్‌ను తయారు చేసి ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. భారత్ మాతా కీ జై... స్పేస్ థండర్ సునీతా విలియమ్స్ వండర్ అంటు విద్యార్థులు జాతీయ పతాకలను చేతపట్టుకొని నినాదించారు. ఈ సందర్భంగా కడారి అనంతరెడ్డి, కడారి కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ అంతరిక్షంలో నడిచిన తొలి మహిళా చరిత్ర సృష్టించిన ఆమె మూడ దిగ్వి జయంగా అంతరిక్షంలో తిరిగివచ్చిందని విద్యార్థులకు వివరించారు. 9 నెలలకు పైగా పాటు సుధీర్ఘ నీరీక్షణకు నేడు పుల్ స్టాప్ పడిందని, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 9 నెలల 13 రోజుల పాటు (287 రోజులు) మనోధైర్యంతో గడిపి నేడు భూమికి వేకువ జామున ఉదయం 3:27 నిమిషాలకు అమెరికా ఫ్లోరిడా సమీపంలోని సముద్ర జలాల్లో భారత సంతతి వ్యోమగామి సునీతా విలీయమ్స్, సహచర వ్యోమగామి బచ్ విల్మోర్ లు దిగినారని తెలిపారు. సునీత విలియమ్స్ భూమి మీదకు చేరుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంత ఎదిగినామో అనడానికి ఇది ఉదాహరణ అని అన్నారు. విద్యార్థులక ఇలాంటి గొప్ప ఆవిష్కరణను చూసే అవకాశం దక్కిందన్నారు. సైన్స్‌లో రాణించే విద్యార్థులందరు సునీతా విలీయమ్స్‌ను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని రాణిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రిన్సిపల్ సరితా రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన ఇంటర్ ప్రథమ సంవత్సర జనరల్ పరీక్షలు

**చురకలు విలేఖరి,జగిత్యాల, మార్చి, 19 :** తెలంగాణలో మార్చి 5వ, తేదీన ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర జనరల్ విద్యార్థులకు పరీక్షలు ఈరోజుతో ముగిసాయి.. నేడు జరిగిన రసాయన శాస్త్రం, వాణిజ్యశాస్త్రం, ఒకేషనల్ బ్రిడ్జి కోర్సు పరీక్షలో 7163 విద్యార్థులకు గాను 6929 విద్యార్థులు హాజరైనారు 234 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈరోజు ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల, ఓల్డ్ బస్టాండ్ బ్రాంచ్ జగిత్యాలలో ఒక విద్యార్థి మాల్ ప్రాక్టీస్ చేస్తూ పట్టు బడ్డారు.ఈ పరీక్షలలో విద్యార్థులు అనుకున్న విధంగా మార్కులు స్కోరు చేయలేము అనుకుంటే రాబోయే మే నెలలో జరిగే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఇంప్రూవ్మెంట్ ద్వారా మంచి మార్కులు పొందే అవకాశం ఉంది. కావున సమయాన్ని వృధా చేయకుండా ఆయా సబ్జెక్టులు ప్రిపేర్ కావలసిందిగా ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి మరియు పరీక్షల కన్వీనర్ శ్రీ బి నారాయణ తెలియజేశారు..

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 19 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎస్సి రిజర్వేషన్ బిల్లును, బీసీలకు స్థానిక సంస్థలలో ఉద్యోగ అవకాశాలలో42 శాతం రిజర్వేషన్ ను కల్పిస్తూ ఈ రెండు బిల్లులను నిన్నా శాసనసభలో అమలు చేయడం జరిగింది ఈ మహెూన్నతమైన కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు వీణవంక బస్టాండ్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర రావాణా శాఖా మంత్రి వర్యులు పోన్నం ప్రభాకర్ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపి బాణాసంచా పేల్చి స్వీట్లు తీనిపించుకోని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్ గంగాడి తిరుపతి రెడ్డి చిన్నాల ఐలయ్య దాసారపు లక్ష్మణ్ ,గంగాడి రాజిరెడ్డి,మేక వీరయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాదాసి సునీల్, ఎండి రషీద్, గ్రామ శాఖ అధ్యక్షులు వోరం శ్రీనివాస్, జున్నుతులమధుకర్ రెడ్డి, లక్ష్మణ్ శశిధర్ రెడ్డి కోమల్ రెడ్డి లక్ష్మీనారాయణ, జైపాల్ రెడ్డి పైడి కుమార్,హరీష్ రెడ్డి కండే మహేందర్ ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో బడ్జెట్ పట్ల సంబరాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 19 :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల పెద్దపల్లి లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించుకున్నారు.తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీరణకు చట్టబద్ధత మరియు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని సుల్తానాబాద్, ఎలిగేడు మండల, పట్టణ కేంద్రాలల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి అలాగే మంత్రివర్గానికి బుధవారం రోజున కృతజ్ఞతలు తెలిపిన అనంతరం బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పలుమండలాల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పై ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు గులాం అహ్మద్ అభిప్రాయం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 19 :** 2025 - 2026 సంవత్సర రాష్ట్ర బడ్జెట్ పేద ప్రజల కష్టాలు తీర్చేలా కనిపించడం లేదు..ప్రతి రంగానికి ప్రతి వర్గానికి ఇబ్బందిగా ఉంది.6 గ్యారంటీలతోపాటు ఎన్నికల హామీల అమలు ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి నెలకొంది. పేద ప్రజల కష్టాలు పైన ధ్యాస లేకుండా ఆటో డ్రైవర్ నుంచి మొదలుకొని అన్నదాత దాకా అందరికీ భారంగా ఈబడ్జెట్ నిరాశ జనకంగా ఉంది. ఆకాశం నుంచి పాతాళానికి బడ్జెట్ పడిపోయింది. మహిళలు, వృద్ధులకు, యువ, విద్యా రంగాలపై ఇచ్చిన హామీల పైన బడ్జెట్ లో శీతకన్ను ప్రదర్శనలా మారింది. మైనారిటీ సంక్షేమం కేవలం గత టిఆర్ఎస్ పార్టీ హయాంలో ఈ కాంగ్రెస్ పార్టీ పాలనలో కేవలం కాగితాల్లోనే వేలకోట్ల బడ్జెట్ గా మిగిలిపోతుంది. ఆచరణలో అమలు చేసినప్పుడే ప్రభుత్వానికి సార్థకత వచ్చినట్లు అర్థం.

# ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వండి

**- జీతాలు ఇవ్వకుంటే పనులు బంద్ చేసి సమ్మెలోకి పోతాం**



చురకలు ప్రతినిధి కరీంనగర్, మార్చి 19 : ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల రెండు నెలలు పెండింగ్ జీతాలు ఇవ్వాలని, లేదంటే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు పనులు బంద్ పెట్టి సమ్మెలోకి వెళ్తా మని, మరియు కార్మికులతో బాత్రూం & టాయిలెట్స్ పనులు చేపించవద్దని దీనికోసం స్కావెంజర్స్ నియమించాలని తదితర డిమాండ్స్ తో ఈ రోజు ప్రభుత్వ ఆస్పటల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (టియుసిసి ) ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ వీర రెడ్డి గారికి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా TUCC జాతీయ కమిటీ సభ్యులు, ప్రభుత్వ ఆస్పటల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు ప్లంబర్ కార్మికులు దాదాపు 250 మంది కార్మికులు పనిచేస్తున్నారని, కార్మికులకు జీతాల్లు ఇవ్వకుండాకాంట్రాక్టర్,వైద్య అధికారులు ఇబ్బందులకు గురించేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి గత రెండు నెలలుగా జీతాలు రావడం లేదని. కార్మికులకు ప్రతి నెల 5వ తేదీ లోపు పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని అనేక సార్లు విన్నవించిన పెడచెవిన పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 బెడ్లకు బిల్ సాంక్షన్ చేస్తూ జీవో 29/03/2025 నెం. 694 ఇవ్వడం జరిగింది. జిఓ నెం 694 ఇచ్చి మళ్ళీ 330 బెడ్లకే బిల్ ఇవ్వడం వలన కార్మికులకు జీతాలు పెండింగ్లో ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఏద్దావా చేశారు. ఈ సమస్యపై హైదరాబాద్ లోని డియంఇ గారికి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారికి, సూపరింటెండెంట్ గారికి మరియు ఏజిల్ సంస్థ యజమాన్యానికి దరఖాస్తులు కూడా పెట్టినాము.అయిన కూడా ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. తప్పని పరిస్థితులలో సమ్మె నోటీస్ ఇవ్వవలసి వచ్చిందని ఏప్రిల్ 4 నుండి కార్మికులు పనులు బంద్ పెట్టి సమ్మెలోకి పోతారని తెలిపారు.సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో ప్రభుత్వాసుపత్రి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి. అరుణ్, కార్యదర్శి పి.కళావతి కార్మికులు రాజు,అనిల్, బాలయ్య, మహేష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు అందించాలి

**-ఎండిపోయిన వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించిన సిపిఐ బృందం**

**-రైతు బాలయ్యకు 5వేల చెక్కును అందజేత**



చురకలు విలేఖరి చిగురుమామిడి మార్చి 19 : అడుగంటిన భూగర్భ జలాలతో సాగునీరు అందక వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోతుండడం తో రైతులు విలవిలలాడుతున్నారని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ,మాజీ జెడ్పిటిసి అందే స్వామి లు మండిపడ్డారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని లంబాడిపల్లె,గాగిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లో సాగునీరు అందక ఎండిన వరి,మొక్కజొన్న పంటలను బాధిత రైతులతో కలిసి సిపిఐ పార్టీ,రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడుగంటిన భూగర్భ జలాలతో చేతికి వచ్చే సమయంలో పంటలు ఎండి పోతున్నాయని గౌరవెల్లి నీటితో భూములు తడిసేది ఎప్పుడు అంటూ వారు ప్రశ్నించారు.ఎన్నో అప్పులు చేసి పంటలు వేసిన రైతన్నలకు చివరి దశలో పంటలను కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నాలు చేసిన ఫలితం లేదని మండిపడ్డారు.కుర్చీ వేసుకుని గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రగల్బాలు పలికిన కేసీఆర్,బిఆర్ఎస్ ప్రభుత్వం 10సంవత్సరాలు అధికారం లో ఉండి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయలేక పోయిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15నెలలు గడిచినప్పటికీ గౌరవెల్లి ప్రాజెక్టు పనులు ముందుకు సాగక పోవడం పట్ల వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం సాగునీరు అందక పంటలు చివరి దశలో ఎండుతుండడంతో రైతులు అప్పుల పాలై తీవ్ర మనోవేదన గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ ఉద్యమాల పోరాటాల ద్వారానే మంజూరైన గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు దశాబ్దాలు గడిచినా పూర్తి కాకపోవడం సిగ్గుచేటు అన్నారు. రైతు భరోసా రాక,రైతులకు రుణమాఫీ కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి చిగురుమామిడి మండలంలో ఎండి పోయిన వరి,మొక్కజొన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారులచే సర్వే చేసి వరి పంటకు 40వేలు,మొక్కజొన్న పంటకు 30వేల నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే గౌరవెల్లి ప్రాజెక్టు పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని వారు కోరారు. లంబాడిపల్లె గ్రామంలో చేతికొచ్చిన వరి పంట ఎండిపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన రైతు చందబోయిన బాలయ్యకు 5వేల రూపాయల చెక్కును సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి అందజేశారు.రైతులు అధైర్యపడొద్దని సిపిఐ పార్టీ అండగా ఉంటుందని వారు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఎనగందుల రాజయ్య,గోలి బాపురెడ్డి,అందే చిన్నస్వామి, విలాసాగరం అంజయ్య,మంద ఎల్లయ్య, కయ్యం తిరుపతి,కయ్యం వీరన్న, బింగి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్ర బడ్జెట్

**-ఈ బడ్జెట్‌ను చూసి ప్రతిపక్షాలకు మైండ్ బ్లాంక్ అవుతోంది**

**-ఓర్వలేకే ప్రతిపక్షాల ఆరోపణలు**

**-సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 19 : ఓవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాలకు బడ్జెట్లో పెద్దపీట వేశామని తెలిపారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ సంక్షేమానికి గతంలో ఎప్పుడూ లేనివిధంగా 70 వేల కోట్లను కేటాయించామని ఆయన అన్నారు. విద్య, వైద్య శాఖకు కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని, రైతాంగానికి సముచిత స్థానం కల్పించామని తెలిపారు. ప్రతిపక్షాలకు విమర్శించడానికి అవకాశం లేకుండా బడ్జెట్ లో కేటాయింపులు ఉన్నాయని, వివిధ శాఖలకు కేటాయింపులను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ కేటాయింపులకు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా పాలనలో కేటాయింపులకు సంక్షేమానికి చాలా వ్యత్యాసం ఉందని తెలిపారు..

## జన రంజక బడ్జెట్

**-ఆరు గ్యారెంటీలు అమలుకు భారీ నిధులు కేటాయించడం కాంగ్రెస్ పని తీరుకు నిదర్శనం**

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదాలు**



చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 19 : తెలంగాణ శాసనసభలో 3,04, 965 కోట్లతో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్ జనరంజకంగా ఉందని, అన్ని వర్గాల ప్రజలకు సకల జనులకు ఉపయోగపడేలా రూపొందించారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున 3 లక్షల కోట్లతో రాష్ట్ర సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా బడ్జెట్ ను రూపొందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోనే అత్యుత్తమైన బడ్జెట్ అని పేర్కొన్నారు. దశాబ్ద కాలం పాలన వ్యవస్థలో విధ్వంసం, ఆర్థిక అరాచకత్వం సాగిన క్రమంలో దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో మంచి బడ్జెట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం రూపొందించింద ని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి జోడు గుర్రాల తరహాలో పరిపాలనను ప్రభు త్వం పరుగులు పెట్టిస్తున్నదని పేర్కొన్నా రు. ఈ సారి బడ్జెట్లో ప్రధానంగా ఎస్సీ సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఎస్సీ సంక్షేమానికి పెద్ద ఎత్తున బడ్జెట్లో నిధులు కేటాయించడం కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. మంగళవారం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడం, మరుసటి రోజే దళితుల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం దేశ చరిత్రలో నూతన అధ్యయనమని పేర్కొన్నారు. దళితులకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. ఎస్సీల సంక్షేమానికి రూ. 40,232 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు రూ. 31,605 కోట్లు, , వ్యవసాయ రంగానికి 24,439,విద్యాశాఖకు 23,108 కోట్లు కేటాయించ డం అభినందనీయమని రాజేందర్ రావు తెలిపారు. అదేవిధంగా రైతు భరోసా కు 18 వేల కోట్లు మంజూరు చేయడం రాష్ట్ర చరిత్రలోనే రికార్డు అని రాజేందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పథకాలకు పెద్దమొత్తంలో నిధులను కేటాయించడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుందన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు రూ. 56,084 కోట్లు కేటాయించిందని తెలిపారు. అదే విధంగా చేయూత పింఛన్లు - రూ. 14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు - రూ. 12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ. 4,305 కోట్లు,గృహజ్యోతి పథకానికి రూ. 2,080 కోట్లు, సన్నాలకు బోనస్ - రూ. 1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ - రూ. 1,143 కోట్లు, గ్యాస్ సిలిండర్ రాయితీకి - రూ. 723 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా - రూ. 600 కోట్లు, విద్యుత్ రాయితీ - రూ. 11,500 కోట్లు కేటాయించి పేదల మనసును కాంగ్రెస్ ప్రభుత్వం గెలుచుకుందని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సకల జనులు, సబ్బండ వర్గాలకు అనుకూలంగా బడ్జెట్ ను రూపొందించి తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి కి రాజేందర్ రావ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనే మూడు అంశాలతో తెలంగాణ నమూనా నేడు దేశం మొత్తానికే ఆదర్శంగా నిలిచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా శాసనమండలిలో బడ్జెట్ ను ప్రవేశపెట్టిన శ్రీధర్ బాబుకు రాజేందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## అయ్యప్ప ఆలయ కోశాధికారికి సన్మానం



చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మార్చ్ 19 : పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయ కోశాధికారిగా నియమకం అయిన బందారి మారుతి ని బుధవారం స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు బందారి మారుతి ని శాలువా పులమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, దేవర శెట్టి రమేష్, కోట వాసు, బందారి గోపి, ప్రసాద్,బందారి కృపాల్, అనంతుల రమేష్, దొంతుల చక్రపాణి,భూసం సుధాకర్ ,గుండా నరహరి తదితరులు పాల్గొన్నారు.

# జైలును సందర్శించిన పోలీసు కమీషనర్ గౌస్ ఆలం

**-కమీషనర్ వెంట జైలు సందర్శనలో పాల్గొన్న ప్రొబేషనరీ వసుంధర యాదవ్**



**చురకలు విలేఖరి,కరీంనగర్, మార్చి, 19 :** కరీంనగర్ నూతన పోలీస్ కమీషనర్ గా భాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలం బుధవారం నాడు కరీంనగర్ జైలును సందర్శించారు. జైలు సెక్యూరిటీని పరిశీలించారు. జైలు లో ఉన్న పరిశ్రమలను,అందులో ఉత్పత్తి అవుతున్న స్టీల్ ఫర్నిచర్ , అగరుబత్తిల తయారీ కేంద్రం, ఫినాయిల్ తయారీ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం జైలులో ఖైదీల కొరకు ఏర్పాటు చేయ బడిన వంటశాల, క్యాంటీన్ , ఫోన్ సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన రూ ము, ములాఖత్ రూము, లైబ్రరీ, ఖైదీలు వుండే బ్యారక్ గదులు , ఆసుపత్రి , మహిళా జైలులను సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలతో వారు మాట్లాడా రు వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జైలు అధికారులతో సీసీ కెమెరాల ఏర్పాటు వాటి పని తీరును గూర్చి ఆరాదీశారు.జైలును పరిశుభ్రంగా నిర్వహిస్తున్నందుకు , పెట్రోల్ బంక్ ద్వారా ప్రజలకు సమర్ధ



వంతంగా సేవలందిస్తున్నందుకు జైలు అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జైలు సూప రింటెండెంట్ జి.విజయ డేని,జిల్లా జైలు మెడికల్ అధికారి వేణుగోపాల్, జైలర్ బి రమేష్ డిప్యూటీ జైలర్లు శ్రీనివాస రెడ్డి , సుధాకర్ రెడ్డి , రమేష్ , అజయ్ చారి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి

**-అమృత 2.0 లో భాగంగా 41.50 కోట్ల నిధుల మంజూరు**
**-శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా తాళ్లచెరువు నింపేందుకు కృషి**
**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



**చురకలు విలేకరి, కోరుట్ల, మార్చి19 :** కోరుట్ల పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా అమృత్ 2.0 లో భాగంగా కోరుట్ల మున్సిపాలిటీకి 41. 50 కోట్లు మధ్యలో కావడం జరిగిందని, బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల పట్టణ విలీన గ్రామమైన ఎకిన్ పూర్ పట్టణ శివారులో గల శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ పైపులైన్ ద్వారా తాళ్లచెరువులో నీళ్ళు నింపడం కోసం ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తి కావస్తుందని అందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబోయే ఎండాకాలన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహత్తిని తీర్చడం కోసం అమృత్ 2.0 లో భాగంగా కోట్ల రూపాయల నీరు మంజూరు చేయడం జరిగిందని, దీనిలో భాగంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ద్వారా తాళ్లచెరువును నింపడం కోసం రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులతో కలిసి సందర్శించడం జరిగిందన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు ఏమైనా నష్టం జరిగితే ప్రభుత్వం ద్వారా అందజేసేలా కృషి కృషి చేస్తానని, రైతులు సహకరించాలని కోరారు. రాబోయే ఎండాకాలన్ని దృష్టిలో ఉంచుకొని కోరుట్ల పట్టణంలో గల 33 వార్డులకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రత్యేక నిధుల ద్వారా 33 బోర్లు మంజూరు చేయడం జరిగిందని వాటిని త్వరలోనే వేసేలా కృషి చేస్తామన్నారు.తాళ్లచెరువు కంచేరకుంట మద్దుల చెరువు లలో త్వరలోనే పూడిక తీయడం జరుగుతుందన్నారు. ఆర్డీవో జీవాకర్ రెడ్డి మాట్లాడుతూ అమృత్ 2.0 లో భాగంగా చేపట్టబోయే పైపుల నిర్మాణం ద్వారా భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా చూస్తామని, అంతే కాకుండా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి త్వరలోనే పనులు ప్రారంభించేలా కృషి చేస్తామన్నారు. అనంతరం కమిషనర్ రామకృష్ణ మాట్లాడుతూ రాబోయే ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని కోరుట్ల పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు అమృత్ 2.0 లో భాగంగా ప్రభుత్వం ద్వారా 41.50 కోట్ల నిధులు మంజూరు కావడం జరిగిందని, ఇలా నిధుల ద్వారా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ద్వారా తాళ్లచెరువును నింపి తద్వారా ఫిల్టర్ బెడ్ ద్వారా పట్టణ ప్రజలకు మంచినీరు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, మున్సిపల్ డిఈ ఏఈ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డిఈ ఏఈ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ నాయకులు అన్నం అనిల్ మచ్చ కవిత, నర్సయ్య, సత్యనారాయణ, ప్రభాకర్, శీలం వేణుగోపాల్ సంఘ లింగం జిందం లక్ష్మీనారాయణ, సోగ్రాభి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంకెల గారడీగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్

**-జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 19 :** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీగా ఉందని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ తో కలసి మాట్లాడుతూ ఎన్నో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తూ కాలం వెల్లదీస్తుందన్నారు. మహిళలకు రూ.2500 పెన్షన్ ఇస్తామని, విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తామని చెప్పారని కేవలం కాంగ్రెస్ హామీలు ఇచ్చి మర్చిపోయిందని విమర్శించారు. మాజీ సీఎం కేసిఆర్ హాయంలో అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశామని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తూ పాలన సాగిస్తుందన్నారు. కేసిఆర్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకుముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఎండకాలం ప్రారంభంలోనే నీళ్లు లేక రైతన్నలు పంటలు ఎండిపోయి తీవ్ర ఇక్కట్లు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వాస్తవాలకు దూరంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని, బడ్జెట్లో గౌడ కార్మికుల, మత్స్య పథకం ఊసే లేదన్నారు. సీఎం రేవంత్రెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు గట్టు సతీష్, నాయకులు గంగాధర్, ఆనందారావు, దేవేందర్ నాయక్, మహేష్, మహిపాల్రెడ్డి, శీలం ప్రియాంక ప్రవీణ్, వెంకటేశ్వర్రావు, రిజ్వాన్, హరీష్, ప్రతాప్, సత్యంరావు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 19 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో ఆమోదించిన సందర్భంగా ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు యువజన, కాంగ్రెస్ నాయకులు బుధవారం జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, అది శ్రీనివాస్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శంకర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, నాయకులు గుండా మధు, లైశెట్టి విజయ్, మాజీ కౌన్సిలర్ దుర్గయ్య, మాజీ ఎంపీపీ రమేష్ బాబు,ఊత్తురి గంగాధర్, కొంద్ర జగన్, స్వామిరెడ్డి, ధ్యావార శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సిరాజోద్దిన్ మన్సూర్, నేహాల్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు భూముల్లో అక్రమ పట్టాలు రద్దు

**-15 మంది అక్రమ పట్టాలు రద్దు**
**-స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు**
**-90ఎకరాల 20 గుంటల అక్రమ పట్టాలు రద్దు చేసి స్వాధీనంకు**
**-ఉన్నతాధికారులకు రిపోర్టు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 19 :** గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ లో ఉన్న లొసుగులను ఆధారం చేసుకొని,రెవెన్యూ సిబ్బంది సహకారంతో జగిత్యాల జిల్లా లోని జగిత్యాల రూరల్ మండలం నర్సింగపూర్ గ్రామంలో రూ.200 కోట్ల విలువైన సర్కారు భూముల స్వాహాయణం జిల్లాలో సంచలనం కాగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ పర్యవేక్షణలో జగిత్యాల రూరల్ తహశీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు పకడ్బందీగా విచారణ జరుపుతున్నారు.ఈ మేరకు జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ శివారులో గల ప్రభుత్వ భూమి 437,251 సర్వే నెంబర్లలో అక్రమ పట్టాలు పొందిన 15 మంది వ్యక్తుల నుంచి 13 ఎకరాల 21 గుంటలు చట్టప్రకారం నోటీసులు జారీ చేసి వాటిని రద్దు చేసినట్లు జగిత్యాల రూరల్ తహశీల్దార్ వెల్లడించారు.ఆ భూములను తిరిగి ధరణి రికార్డుల్లో ప్రభుత్వ భూములుగా మార్చినట్లు తహశీల్దార్ తెలిపారు.అలాగే 437 సర్వే నెంబర్ లో పహణీ లో నేరుగా అక్రమంగా నమోదు చేసుకొని మరి కొందరు ఆక్రమణలకు పాల్పడిన 71 ఎకరాల 13 గుంతలు,అలాగే 251 సర్వే నెంబర్ లో 19 ఎకరాల 7 గుంటల విస్తీర్ణం గల ప్రభుత్వ భూములకు పట్టాలను రద్దు చేసి స్వాధీనం చేసుకునేందుకు రెవెన్యూ ఉన్నతాధికారులకు నివేదిక పంపించామని తహశీల్దార్ వెల్లడించారు. కాగా ఆంధ్రప్రభ 30 జనవరి 2025 లో అక్రమ పట్టాదారు లు,సూత్రధారులు ఎవరో అనేది బహిర్గత పరిచినట్లు గానే జిల్లాలోని ఒక రాజకేయ నాయకుని పేరు,ఒక రిటైర్డ్ లెక్చరర్ భార్య పేరు, తదితర 15 మంది పేర్లు అక్రమ పట్టాలు రద్దు చేసి,స్వాధీనం చేసుకున్న జాబితాలో ఉండడం గమనార్హం.అయితే ఇప్పటి వరకు అక్రమ పట్టాలతో రైతు బంధు స్వాహాయణం సైతం వారి నుంచి వసూలు చేయాలని,రద్దు చేసిన ప్రభుత్వ భూముల్లో భూమి లేని నిరుపేదలకు పట్టాలు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

## ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి



**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 19 :** ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయులు భోగ రమేష్ అన్నారు.బుధవారం రాయికల్ మండలం తాట్లవాయి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులను తాజా మాజీ సర్పంచ్ రాగి సాగరిక శ్రీనివాస్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పాలేపు రక్షిత సురేష్,శ్రీనివాస్, రవీందర్,శ్రీధర్,హరీష్,సుజాత,సిఆర్ పి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కృషితోనే ఎస్సీ వర్గీకరణకు ఆమోదం

## -రేవంత్ ను అభినందించిన ఎస్సీ ఎమ్మెల్యేలు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 19 :** ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం నేపథ్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఎస్సీ నాయకులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు.ఎస్సీ వర్గీకరణ అమలుకు కృషి చేసినందుకు సీఎంకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ రాష్ట్రంలోని దళితుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి నూతన దిశను చూపనుందని అభిప్రాయపడ్డారు. గతంలో ఎన్నోసార్లు ఈ సమస్యపై చర్చించినప్పటికీ, ఎప్పటికీ సాధ్యపడని పని ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కార్యరూపం దాల్చడం గొప్ప ముందడుగని ఆయన పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం పొందడం ద్వారా కాంగ్రెస్ పార్టీ దళితుల పక్షపాతి అని మరోసారి రుజువైందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని అన్నారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందని తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలను అప్పగించి గౌరవించిందని పేర్కొన్నారు.దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను ముఖ్యమంత్రిగా చేసిన ఘనత కూడా కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు.

**వర్గీకరణ వెనుక ప్రభుత్వ సంకల్పం**

దశాబ్దాలుగా కొనసాగుతున్న ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే కవ్వంపల్లి అన్నారు. దళితుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త పాలనా దృక్పథాన్ని అవలంబిస్తోందన్నారు. సమాజంలో సామాన్య దళితుడి అభివృద్ధికి ఇది పెద్ద మైలురాయి అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.దళిత హక్కుల కోసం గతంలో జరిగిన అనేక ఉద్యమాలకు సజీవ సాక్ష్యంగా ఈ ప్రభుత్వం నిలుస్తుందన్నారు.ఈ సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, నీటి పారుదలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, దళిత నాయకులు పాల్గొన్నారు.

# పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## -నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
## -జగిత్యాల కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 19 :** నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను అధికారులను కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆదేశించారు. బుధవారం రాయికల్ మండల బొర్నపల్లి గ్రామంలోని 20 లక్షల వ్యయంతో చేపట్టుతున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నెల రోజుల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఇటిక్యాల గ్రామంలో 9 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జి,అల్లిపూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవఖాన సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి నెల రోజుల వరకు త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని వేసవి కాలం కావడంతో నిర్మాణ పనులకు నిరందించాలన్నారు. కాంట్రాక్టర్లు అధికారులు పని ప్రదేశాన్ని సందర్శించి నాణ్యత ప్రమాణాలు పాటించేలా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం ఆర్డీవో మధుసుధన్,డిఈ మిలిండు,తాహసిల్దార్ ఖయ్యుం, మండల పంచాయతీ అధికారి సుష్మ, పిఆర్ఏఈ ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో కాంగ్రెస్ శ్రేణుల ప్రత్యేక పూజలు



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 19 :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీద శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్ల మీద బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు అర్చన చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నుండి గత 30 సంవత్సరాలుగా సామాజిక వెనుక బాటుగా ఉన్న కొన్ని వర్గాలు నిరంతరం పోరాటం చేస్తున్నాయి కావున 2023 కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడగానే తూచా తప్పకుండా నేడు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపజేసిన మరియు బీసీలకు విద్య, ఉపాధి మరియు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఖరారుకై బీసీ బిల్లు ఆమోదించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు ధర్మపురి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగనభట్ల దినేష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్, ధర్మపురి పట్టణ అధ్యక్షులు చిపిరిసెట్టి రాజేష్, ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన చైర్మన్ జక్కు రవీందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం తిరుపతి, సింహరాజు ప్రసాద్, కాసారపు బాల గౌడ్, జిల్లా నాయకులు కస్తూరి శ్రీనివాస్, రామ్ దేని మొగిలి, రంగు అశోక్, ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన సభ్యులు బాదినేని వెంకటేష్, రాపర్తి సాయి కిరణ్, బొల్లారం పోచయ్య, సంబేట తిరుపతి, నేదునూరి శ్రీధర్, గుడ్ల రవీందర్, ఎదులాపురం మహేందర్, స్తంభంకాడి గణేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి పరీక్షలు



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 19 :** నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు బుధవారం జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 828 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్బీఎస్కే సమక్షంలో 45626 మంది విద్యార్థులకి దృష్టి సమస్య ఉన్నటు గుర్తించి ఆర్బీఎస్కే మెడికల్ ఆఫీసర్ డా. వెంకటేష్, డా. ఉమామహేశ్వరి లు తెలిపారు. ధర్మపురి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఉచిత కళ్ళద్దాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ శ్రుతి, రాజేశ్వరి, సైఫొద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆమె ఎప్పటికి సజీవమే...

## -ప్రతిమ కాలేజీకి భూమక్క పార్థివ దేహం దానం



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 19 :** ఒక అమ్మ చనిపోయి కూడా మృతదేహం రూపంలో కాబోయే వేల మంది డాక్టర్లకు ఉపయోగపడనున్నది. తాను బతికి ఉన్ననాల్లు బిడ్డగా, తల్లిగా, అత్తగా, నానమ్మ, అమ్మమ్మగా కుటుంబానికి అమ్మగా సేవలు అందించి తనువు చాలించినప్పటికి వైద్యులకు తమ వృత్తి నైపుణ్యాలకు ఆమే పార్థివా దేహం ఉపయోగపడడమే కాకుండా మెడికల్ కళాశాలలో ఆమే నిత్యం కళ్ళముందే దర్శనం ఇస్తూ సజీవంగానే ఉన్నాను అంటోంది భూమక్క. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం....జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన చిట్ల భూమక్క (85) నాలుగు రోజుల క్రితం స్వగృహంలో మృతి చెందారు.భూమక్క కుమారుడు చిట్ల రవీందర్ తన తల్లి బతికుండగా నాకుటుంబానికి ఏ లోటు లేకుండా అన్ని రకాల సేవలు అందించి ఉన్నతంగా తీర్చి దిద్ధిందని తెలిపారు. అయితే తల్లి ఎప్పటికి బతికుండాలానే అలోచించి కొన్ని నెలల క్రితం తల్లి భూమక్క పార్థివా దేహం ఇతరులకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో కరీంనగర్ లోని ప్రతిమ మెడికల్ కాలేజీకి దానం చేస్తానని రవీందర్ రాసిచ్చాడని తెలిపారు. భూమక్క నాలుగు రోజుల క్రితం మృతి చెందగా మెడికల్ కాలేజీకి సమాచారం అందించారు. కాలేజీ నుండి డాక్టర్లు జగిత్యాలకు చేరుకోగా కొన్ని గంటల సమయం కావాలని కుటుంబ సభ్యులు కోరారు. అయితే తల్లి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసి మృత దేహాన్ని కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయులు వెంటారాగా హిందూ సాంప్రదాయం ప్రకారం స్మశానవాటికకు తీసుకెళ్లి కాష్టం మీద పెట్టి కొడుకు రవీందర్‌తో అగ్గి పెట్టించి అంత్యక్రియలు జరిపినట్టు చేసి అనంతరం మృతదేహాన్ని కాలేజీకి అప్పగించారు. భూమక్క మృతదేహం ఎప్పటికి సజీవంగానే ఉంటుందని,వైద్య కళాశాలలో ఎందరో వైద్య విద్యార్థులకు భూమక్క చనిపోయిన ఉపయోగపడుతూ ఆదర్శంగా ఉంటుందని, దేహాన్ని దానం చేసిన కొడుకు రవీందర్ కుటుంబ సభ్యులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కాలేజీకి చెందిన డాక్టర్లు పేర్కొన్నారు. 20ఏళ్ల వరకు కాలేజీలో భూమక్క పార్థివ దేహం ఉంటుందని, కుటుంబ సభ్యులు కాలేజీకి వచ్చి చూసుకోవచ్చని యాజమాన్యం తెలిపారని చెప్పారు. చిట్ల రవీందర్ కుటుంబంతల్లి చనిపోయిన దుఃఖంలో ఉన్నప్పటికీ మాట ప్రకారం తల్లి పార్థివాదేహం వైద్య కాలేజీకి దానం చేయడాన్ని పలువురు అభినందించారు. ఇప్పటికి జగిత్యాల నుండి కేవలం ముగ్గురు మాత్రమే పార్తివాదేహాలు దానం చేశారని అందులో చిట్ల భూమక్క ఉన్నారు.

# పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి



## -బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**చురకలు ప్రతినిధి కరీంనగర్, మార్చి 19 :** కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి బుధవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గురు కొలువైన దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి అమ్మవార్ల దయ, దీవెనలతో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించానని, కరీంనగర్ కు రుణపడి ఉంటానని తెలిపారు. ముఖ్యంగా తన విజయం కోసం అహర్నిశలు కృషిచేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ క్షేత్రాల బాధ్యులు , పట్టభద్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీగా తన బాధ్యతను నెరవేర్చడానికి తగిన కార్యాచరణ తో ముందు కొనసాగుతానని తెలిపారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో గళం విప్పుతానని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తానన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తాజమాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్, బండ రమణారెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.